RNI : APTEL/2015/62250

# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు పత్రిక

సంపుటి : 01 | సంచిక : 38 | సోమవారం | 27- 10 - 2025 | పేజిలు : 4 | వెల. 2 /-

## ఏపీవైపు కదులుతున్న తుఫాన్.. అప్రమత్తమైన ప్రభుత్వం.

**క్రైమ్ కౌంటర్ న్యూస్ : అక్టోబర్ 26:** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం వేగంగా బలపడుతోంది. గడిచిన ఆరు గంటల్లో గంటకు 5 కి.మీ వేగంతో పశ్చిమ దిశగా కదిలింది. ప్రస్తుతం ఇది చెన్నైకి దక్షిణ-తూర్పున 770 కి.మీ, విశాఖపట్నంకి 820 కి.మీ, కాకినాడకి 810 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. వాతావరణశాఖ తాజా నివేదికల ప్రకారం, ఈ తీవ్ర వాయుగుండం మరో 10 గంటల్లో తుపానుగా, మంగళవారం ఉదయానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉంది.తుపాను నైరుతి, పశ్చిమ-మధ్య బంగాళాఖాతాల మీదుగా కదిలి, తర్వాత ఆంధ్రప్రదేశ్ తీరాన్ని దాటే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో ఇప్పటికే తీరప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు, బలమైన ఈదురుగాలులు మొదలయ్యే సూచనలు ఉన్నాయి.సోమవారం: కాకినాడ, కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, తూర్పుగోదావరి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, నంద్యాల, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కూడా భారీ వర్షాలు నమోదవుతాయని అంచనా.మంగళవారం: శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఏఎస్ఆర్, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో కూడా భారీ వర్షాలు తేలికపాటి తుఫాను గాలులతో కూడి పడతాయని హెచ్చరించింది.గాలి వేగం, సముద్ర పరిస్థితులు: తీరప్రాంతాల్లో గంటకు 60 నుండి 90 కి.మీ. వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయి. సముద్రం తీవ్రంగా అలముకునే అవకాశం ఉండడంతో మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలు అవసరం లేకుండా బయటకు వెళ్లకూడదని అధికారు సూచించారు. తీరప్రాంతాల్లో ఉన్నవారు సురక్షిత ప్రదేశాలకు తరలిపోవాలి. విద్యుత్ వైర్లు, చెట్లు కూలే ప్రమాదం ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవాలి. స్థానిక అధికారుల సూచనలను పాటించాలని సూచించారు.ఈ తీవ్ర వాయుగుండం రాబోయే 24 గంటల్లో తుపానుగా మారి, తీరప్రాంతాల్లో ప్రభావం చూపే అవకాశం ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. రెవెన్యూ, విపత్తు నిర్వహణ, విద్యుత్, మత్స్యశాఖలు సిబ్బందిని సన్నద్ధం చేశాయి.

## కర్నూలు బస్సు ప్రమాదం కేసులో మరో ట్విస్ట్..

కర్నూలు: చిన్నటేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాదం కేసులో మరో ట్విస్ట్ చోటుచేసుకుంది. ఈ ఘటనపై ఉలిందకొండ పీఎస్‌లో మరో కేసు నమోదు అయ్యింది. బైక్‌ను బస్సు ఢీకొని మృతిచెందిన శివ శంకర్ స్నేహితుడు ఎర్రిస్వామి ఫిర్యాదుతో శివ శంకర్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. 281,125(%ూ%), 106(1) సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం ఎర్రిస్వామి మాట్లాడుతూ.. తాను, శివశంకర్ మద్యం సేవించినట్లు చెప్పాడు. మద్యం మత్తులో నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడంతో.. బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టిందన్నాడు. శివశంకర్ స్పాట్‌లో మృతి చెందగా.. తాను గాయపడి ప్రాణాలతో బయటపడినట్లు ఎర్రిస్వామి వివరించారు.

## 'మొంథా' తుఫాన్.. సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

**క్రైమ్ కౌంటర్ న్యూస్ : అక్టోబర్ 26:** 'మొంథా' తుఫాన్ పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మొంథా తుఫాన్ ను ఎదుర్కొనేందుకు యంత్రాంగం సిద్ధం కావాలని ఆదేశించారు. విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని సీఎం సూచించారు. తీర ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తుఫాన్ కారణంగా రోడ్లు, చెరువులు, కాలువ గట్లు కోతకు గురైతే తక్షణ మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. సముద్రంలోకి వెళ్లిన పడవలను వెనక్కి రప్పించాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుతం సీఎం చంద్రబాబు దుబాయ్ పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. మొంథా తుఫాన్‌సన్నాహక చర్యల పర్యవేక్షణపై చంద్రబాబు ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలో జిల్లాల వారీగా సీనియర్ %xూూ%లకు ప్రత్యేక బాధ్యతలు అప్పజెప్పింది. ప్రత్యేక అధికారులు తక్షణమే కేటాయించిన జిల్లాలకు చేరుకుని, కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. తుఫాన్ సమయంలో అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని సహాయ, పునరావాస చర్యలు పర్యవేక్షించాలని తెలిపారు. నష్టం అంచనా, పరిహారం పంపిణీ, పునరుద్ధరణ పూర్తయ్యేవరకు.. విధులు కొనసాగించాలని ప్రత్యేక అధికారలకు ప్రభుత్వంఆదేశాలిచ్చింది.. మరోవైపు 'మొంథా' తుఫాన్




రాష్ట్రంపైకి దూసుకొస్తోంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం శనివారం ఉదయం వాయుగుండంగా బలపడిందని భారత వాతావరణ శాఖ పేర్కొంది. శనివారం సాయంత్రానికి వాయుగుండం.. పోర్టబ్లెయిర్ కు 510 కి.మీ, చెన్నైకి 890, విశాఖపట్నానికి 920, కాకినాడకు 920 దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది క్రమంగా పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ ఆదివారం నాటికి తీవ్ర వాయుగుండంగా, సోమవారం ఉదయానికి నైరుతి, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తుఫానుగా మారే అవకాశముందని ఐఎండీ వెల్లడించింది.

## నవంబర్‌లో పీఎం కిసాన్ నిధుల విడుదల..

**క్రైమ్ కౌంటర్ న్యూస్ : అక్టోబర్ 26:** ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం 2025 నవంబర్ ప్రారంభంలో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన 21వ విడతను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. దీని ద్వారా దేశంలోని 8.5 కోట్ల మంది అర్హులైన రైతులకు రూ.2,000 అందనున్నాయి. ఈ పథకం డబ్బులు బ్యాంకులో జమకావాలంటే లబ్ధిదారులుని పూర్తి చేయాలి. సకాలంలో చెల్లింపులను స్వీకరించడానికి వారి ఆధార్ లింక్ చేయబడిందని నిర్ధారించుకోవాలి. ఈ మేరకు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా నిధులను జమ చేస్తుంది. రైతులు తమ ఆధార్ లేదా బ్యాంక్ నంబర్‌ను ఉపయోగించి లో వారి చెల్లింపు స్థితిని తెలుసుకోవచ్చు. ప్రధానమంత్రి-కిసాన్ సమ్మాన్ నిధి యోజన అర్హత కలిగిన రైతులకు ప్రతి సంవత్సరం రూ.6,000లను అందిస్తోంది. ఈ మొత్తాన్ని ఒక్కొక్కరికీ రూ.2,000 చొప్పున మూడు వాయిదాల్లో చెల్లిస్తారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ వ్యవస్థ ద్వారా రైతుల బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేస్తారు. అయితే ఈ డబ్బులను నవంబర్ మొదటి లేదా రెండో వారంలో రైతుల ఖాతాల్లో జమ చేయబడనున్నట్లు సమాచారం.కాగా, రైతులు కోసం పీఎం కిసాన్ పోర్టల్‌కు లింక్ చేయబడిన ఆధార్ మొబైల్ నంబర్‌కు పంపబడిన ని టైప్ చేయడం ద్వారా లేదా యాప్‌ను డౌన్‌లోడ్ చేసి, ఫేస్ రికగ్నైజేషన్ ఉపయోగించి అతని ఆధార్ మొబైల్ నంబర్‌కు లింక్ చేయడం ద్వారా లబ్ధిదారుడు స్వతంత్రంగా ని ధృవీకరించవచ్చు. ప్రభుత్వం 2023 జూన్‌లో ఫేస్ అథెంటికేషన్ ఫీచర్‌తో రైతుల కోసం కిసాన్ మొబైల్ యాప్‌ను ప్రారంభించింది. లేదా వేలిముద్ర లేకుండా తన ముఖాన్ని స్కాన్ చేయడం ద్వారా రైతు ఇంట్లో కూర్చొని చేయవచ్చు. భారతదేశం అంతటా వ్యవసాయ వృద్ధిని పెంచడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది.

## మొంథా తుఫాన్ ప్రభావిత జిల్లాలకు ప్రత్యేక అధికారులు..

**క్రైమ్ కౌంటర్ న్యూస్ : అక్టోబర్ 26:** మొంథా తుఫాన్ ప్రభావిత జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ.. ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు సీఎస్ విజయానంద్ జీఓఆర్టీ నెంబర్ 1982 జారీ చేసింది. ఈ ప్రత్యేక అధికారులు రిలీఫ్ రిహాబిలిటేషన్ కార్యక్రమాలను తుఫాను ప్రభావంతో వర్షాలు తగ్గేవరకు చేపట్టాలని ఆదేశించారు.శ్రీకాకుళం జిల్లాకు కేవీఎన్ చక్రధర బాబు, విజయనగరం జిల్లాకు పి.రవి సుభాష్, మన్యం జిల్లాకు నారాయణ భరత్ గుప్తా, విశాఖపట్నం జిల్లాకు అజయ్ జైన్, అనకాపల్లి, అల్లూరు సీతారామరాజు జిల్లాలకు వాడ్రేవు వినయ్ చంద్, తూర్పుగోదావరి కి కే కన్నబాబు, కాకినాడ జిల్లాకు విఆర్ కృష్ణ తేజ, కోనసీమ జిల్లాకు విజయరామరాజు, పశ్చిమగోదావరి జిల్లాకు ప్రసన్న వెంకటేష్, ఏలూరు జిల్లాకు కాంతిలాల్ దండే, కృష్ణా జిల్లాకు కాటా ఆమ్రపాలి, ఎన్టీఆర్ జిల్లాకు శశి భూషణ్ కుమార్, గుంటూరు జిల్లాకు ఆర్ పి సిసోడియా, బాపట్ల జిల్లాకు ఎం వేణుగోపాల్ రెడ్డి, ప్రకాశం జిల్లా కు కోన శశిధర్, నెల్లూరు జిల్లాకు ఎన్ యువరాజ్, తిరుపతి జిల్లాకు పి అరుణ్ బాబు, చిత్తూరు జిల్లాకు పిఎస్ గిరీషాలను ప్రత్యేక అధికారులుగా ప్రభుత్వం నియమించింది.ఉత్తర కోస్తా జిల్లాలు అయిన శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, ఏఎస్ఆర్, ఈస్ట్ గోదావరి, కాకినాడ, కోనసీమ జిల్లాలకు జోనల్ ఇన్చార్జిగా అజయ్ జైన్‌ను.. దక్షిణ కోస్తా జిల్లాలు వెస్ట్ గోదావరి, ఏలూరు, కృష్ణ, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాలకు జోనల్ ఇన్చార్జిగా ఆర్‌పీ సిసోడియాలను నియమించారు. ఈ అధికారులంతా వారికి కేటాయించిన జిల్లాలకు వెళ్లి ఆయా జిల్లాల కలెక్టర్లతో సమన్వయం చేసుకొని సైక్లోన్ కంట్రోల్ రూములు ఏర్పాటు చేసుకోవాలని సీఎస్ విజయానంద్ ఆదేశించారు. వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ పునరావాస కార్యక్రమాలు ఎప్పటికప్పుడు నిర్వహించాలని సూచించారు. సాధారణ పరిస్థితులు వచ్చేవరకు ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు నిర్వహించాలని ఆయన వెల్లడించారు.

## శ్రీశైలం మల్లన్న భక్తులకు గుడ్ న్యూస్ .. ఫ్రీగా లడ్డూ

**క్రైమ్ కౌంటర్ న్యూస్ : అక్టోబర్ 26:** : కార్తీక మాసం కావడంతో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీశైలంకు భక్తులతాకిడి పెరిగింది. మల్లన్నను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీశైలంకు వెళ్తున్నారు. ఇక భక్తుల రద్దీ దృష్ట్యాఆలయ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసిన అధికారులు.. భక్తులకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేశారు. నవంబర్ 14న కోటి దీపోత్సవం నిర్వహణకు కూడా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇదే సమయంలో మల్లన్న భక్తులకు ఆలయ పాలక మండలి ఓ గుడ్ న్యూస్ చెప్పింది. స్వామి వారి స్పర్శ దర్శన టికెట్తీసుకున్న ప్రతి భక్తుడికి ఉచితంగా లడ్డు అందిస్తామని ఆలయ చైర్మన్ రమేశ్ నాయుడు తెలిపారు.

## డేటాకు మైండ్ అప్లై చేస్తే.. ఏఐ

**క్రైమ్ కౌంటర్ న్యూస్ : అక్టోబర్ 26:** నాడు కోవిడ్ మహమ్మారి గురించి కానీ, నేడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించి కానీ.. ఏ అంశమైనా సరే మాట్లాడటంలో మాజీ సీఎం జగన్ స్టైలే వేరు! బహుశా ఆయన్ను 2లో

# డేటాకు మైండ్ అప్లై చేస్తే.. ఏఐ

మించినవారు లేకపోవచ్చు! ఆయన నోట వచ్చే ఆణిముత్యాలు అలాంటివి మరి! పండితులను కూడా తికమక పెట్టేలా జగన్ చెప్పగలరు! అంతేకాదు.. సోషల్ మీడియాలో నెటిజెన్లకు టైమ్‌పాస్ అవుతున్నారు! తాజాగా జగన్ విశ్లేషణ మీమ్స్‌కు మేతగా మారింది. గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో జగన్ మీడియాతో మాట్లాడిన విషయం తెలిసిందే. అనుకూల మీడియాతో ప్రెస్ కాన్ఫరెన్స్ పేరిట రెండు గంటలకు పైగా మాట్లాడారు. విశాఖకు గూగుల్ ఏఐ డేటా సెంటర్ రావడం తన చలవే అన్నట్టుగా చెప్పారు. తాను 2023లో అదానీ డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేసిన ఫలితమే గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు కారణమైందన్నారు. అంతటితో ఆగకుండా.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించి మరపురాని మాటలు చెప్పారు. 'గొప్ప మార్పుకైనా గాని, డేటా సెంటర్ అనేది డేటా ఉంటే, ఆ డేటాను రకరకాలుగా ఆ డేటాకు మైండ్ అప్లై చేస్తే అది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' అని జగన్ సెలవిచ్చారు. జగన్ చెప్పినదానికి అర్థం ఏమిటో తెలియక ఐటీలో తలపండినవారు సైతం తికమకపడిపోతున్నారు. నాలుగేళ్లక్రితం ప్రపంచాన్ని వణికించిన కరోనాగురించి కూడా జగన్ సింపుల్‌గా తనదైన స్టైల్లో చెప్పారు. 'కరోనా గురించి భయపడాల్సిందేముంది.. పారాసిటమల్ వేసుకుంటే అదే పోతుంది. బ్లీచింగ్ పౌడర్ చెల్లితే వైరస్ నశిస్తుంది' అని తేల్చేశారు.

## కొండాపురం గ్రామంలో ఆవుల సతీష్ ఇంట్లో షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నిప్రమాదం



**క్రైమ్ కౌంటర్ న్యూస్ కొండాపురం అక్టోబర్ 26 చిలుకూరు మండల రిపోర్టర్** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల కేంద్రంలో కొండాపురం గ్రామంలో ఆవుల సతీష్ ఇంట్లో షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిన అగ్ని ప్రమాదంలో, ఆస్తి నష్టం సంభవించింది. వివరాల్లోకి వెళితే. ఆవుల సతీష్ దంపతులిద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులు. అయ్యప్ప స్వామి మాల ధరించిన సతీష్ , కుటుంబ సభ్యులతో గ్రామంలో జరిగే హోమగుండం వద్దకు వెళ్లారు. మధ్య రాత్రి సమయంలో షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నిప్రమాదం సంభవించింది. ఈ అగ్ని ప్రమాదంలో వారిరువురి విద్యార్హత సర్టిఫికెట్లు మరియు ఉద్యోగానికి సంబంధించిన సర్వీస్ పుస్తకాలు వంటివి అన్నీ కాలి దగ్ధమయ్యాయి. వీటితోపాటు బీరువాలలో భద్రపరచిన దుస్తులు, సామాగ్రి వగైరా కూడా దగ్ధం అయిపోయాయి. కుటుంబ సభ్యులు ఇంటిలో లేకపోవడంతో అదృష్టవశాత్తు ప్రాణ నష్టం సంభవించలేదు. స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని దర్శించి, సానుభూతిని వ్యక్తం చేశారు.

# క్రీస్తు మార్గంలో నడవాలని ఫాదర్ జోజి బాబు పిలుపు

**క్రైమ్ కౌంటర్ న్యూస్ అక్టోబర్ 26:** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో శనివారం ఘనంగా ప్రత్యేక జపమాల ఆరాధన కార్యక్రమం మరియు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. క్రైస్తవ భక్తుల ఆధ్యాత్మిక అభివృద్ధి, సమాజంలో సేవా భావం పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టారు. సంఘ పెద్దలు కొట్టే శ్రీనివాస్, కొట్టే ప్రేమ్ రాజ్, నక్క సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జపమాల ప్రార్థనలో పాల్గొన్నారు. భక్తుల చేతుల్లో జపమాలలు , ప్రార్థనలతో మొత్తం ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. "మేరి మాతా కరుణ చూపించు" అంటూ భక్తులు ఒక్కసారిగా గళం కలిపినప్పుడు, ఆ పరిసరాలు భక్తి ప్రబోధంతో మార్మోగాయి.ఈ సందర్భంగా విచారణ గురువులు ఫాదర్ జోజి బాబు భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ "ప్రతి ఒక్కరూ క్రీస్తు మార్గంలో నడిచి, వినయంగా జీవించాలి. క్రీస్తు మనకు చూపించిన ప్రేమ, క్షమ, దయ అనే మూడు మూల విలువలను మన జీవితంలో ఆచరణలో పెట్టాలి. సమాజంలో పరస్పర సహకారం, సేవా భావం, ప్రేమ పంచే మనసు ఉండాలి. అప్పుడు మాత్రమే మనం నిజమైన భక్తులమవుతాం" అని సూచించారు."భక్తి అంటే కేవలం ప్రార్థన మాత్రమే కాదు, మన సహజీవనంలో మానవత్వాన్ని ఆచరించడం కూడా భక్తే. దేవుడు ప్రతి ఒక్కరినీ ఒకే ప్రేమతో చూస్తాడు. అందువల్ల మనమూ ఇతరులపై ప్రేమ, కరుణ చూపడం ద్వారా దేవునికి చేరువ కావాలి" అన్నారు.జపమాల ప్రార్థన అనంతరం భక్తులు మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు ప్రసాదం, భోజనం పంపిణీ చేశారు. పిల్లల నుండి పెద్దల దాకా అందరూ ఉత్సాహంగా పాల్గొని, ఈ ఆధ్యాత్మిక సమాగమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమానికి స్థానిక సంఘ సభ్యులు, మహిళా భక్తులు, యువకులు, సీనియర్ పెద్దలు సహకరించారు. ఈ ప్రాంతం భక్తి, ఆత్మీయతతో నిండిపోయి పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో గుడి సంఘ పెద్దలు పంతులు కమలాకర్ సిసిలియా గాయక బృందం తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన... కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి....

**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి: -**నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో మార్కెట్ యాడ్ వద్ద ఆదివారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు అండగా ఉండడంతో పాటు లాభం చేకూర్చే విధంగా రేటు ఉంటుందని రైతులకు అండగా ఉంటాము ధాన్యం ఎంతైనా కొనడానికి సిద్ధంగా ఉన్నాము ఎవరు కూడా నిరుత్సాహ పడకూడదు అని రైతులకు ఈ సందర్భంగా తెలిపారు. రైతులను లాభాల బాటలో తీసుకెళ్లడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం రైతులకు అండగా ఎప్పుడూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుంది అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్. కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్. వైస్ డైరెక్టర్ రమకాంత్ రెడ్డి . మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్. కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రేష్మ బేగం. వెల్దండ అమంగల్ ఊరుకొండ కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఈనెల 29న కలెక్టరేట్ ముట్టడి-

## బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీనివాస్

**నల్గొండ అక్టోబర్ 26 క్రైమ్ కౌంటర్ న్యూస్** విద్యార్థుల ఫీజ్ రీయాంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడిదల చేయలని డిమాండ్ చెస్తు రాష్ట్ర కమిటీ పిలుపు మెరకు ఈనెల 29 బుధవారం రోజున చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం ను నల్గొండ జిల్లా నలుమూలల నుండి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు.

## బత్తిని వాణికి కేయూ నుండి పీ హెచ్ డి

## సోషల్ వర్క్‌లో పిహెచ్‌డి అవార్డు ప్రధానం

**క్రైమ్ కౌంటర్ న్యూస్ అక్టోబర్ 26:** సోషల్ వర్క్ విభాగానికి చెందిన రీసెర్చ్ స్కాలర్ బత్తని వాణి సోషల్ వర్క్‌లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్‌డి) డిగ్రీకి అర్హత సాధించినట్లు బుధవారం రోజున కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షల కంట్రోలర్ కార్యాలయం ప్రకటించింది.

"తెలంగాణ రాష్ట్రం యొక్క ఏటూరునాగారం ఐటిడిఎలో కోయ తెగ మహిళలలో ఆరోగ్యాన్ని కోరుకునే ప్రవర్తన – ఒక అధ్యయనం" అనే ఆమె డాక్టరల్ థీసిస్, ఏటూరునాగారం ప్రాంతంలోని కోయ గిరిజన మహిళలలో ఆరోగ్య సంరక్షణ విధానాలు, ప్రవర్తనా అంశాలను అన్వేషిస్తుంది.

వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయంలోని సోషియాలజీ, సోషల్ వర్క్ విసి విభాగం ప్రొఫెసర్ టి. రమేష్ (మాజీ వీసి) పర్యవేక్షణలో ఈ పరిశోధన జరిగింది. వాణి పిహెచ్‌డి అర్హతలను విజయవంతంగా పూర్తి చేసినట్లు పరీక్షల కంట్రోలర్ అధికారికంగా ప్రెస్ నోట్ విడుదల చేశారు. నోటిఫికేషన్ కాపీలను రికార్డు, ప్రచురణ కోసం రిజిస్ట్రార్, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ యూనివర్సిటీ న్యూస్, ఇతర సంబంధిత అధికారులకు పంపారు.

ఈ విజయం కాకతీయ విశ్వవిద్యాలయం విద్యా నైపుణ్యం, సామాజిక పరిశోధనలకు, ముఖ్యంగా గిరిజన, సమాజ సంక్షేమ రంగంలో నిరంతర సహకారాన్ని హైలైట్ చేస్తుంది. ఈ సందర్భంగా పీ హెచ్ డి అవార్డు పొందిన బత్తిని వాణిని అధ్యాపకులు, సహచరులు, బంధుమిత్రులు అభినందించారు.

# శ్రీరస్తు శుభమస్తు ఆదివాసి జీవితాల్లో వెలుగు.....

## 111 ఆదివాసీల వివాహ మహోత్సవం ముఖ్యఅతిథిగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ .కన్నుల పండగ లాగా జరిగిన ఆదివాసీల వివాహాలు...

**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి అచ్చంపేట: –** తెలంగాణ రాష్ట్రంలో దేశ చరిత్రలోనే చెప్పుకోదగ్గ ఒకరోజు అది ఉంది అంటే అది ఆదివారం అచ్చంపేటలో జరిగిన ఆదివాసీల వివాహ మహోత్సవం.. వనవాసి కళ్యాణ పరిషత్ తెలంగాణ చెంచు గిరిజన సామూహిక వివాహాలు. ఒకటా రెండు దాదాపు 111 వివాహాలు ఒకే చోట ఏర్పాటు. అది కూడా అచ్చంపేటలో నల్లమల్ల కు చెందిన చెంచుల వివాహాలు. దేశ చరిత్రలోనే చెప్పుకోదక విషయం ఇది వివాహాలు నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ పత్రాన్ని అందించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ. మాట్లాడుతూ వనవాసి కళ్యాణ పరిషత్ తెలంగాణ చెంచు గిరిజన సామూహిక వివాహాలు ఏర్పాటు చేసినటువంటి వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి వివాహాలు చేయడం చాలా సంతోషకరంగా ఉందని ఇలాంటి కార్యక్రమాన్ని నన్ను పిలవడం చాలా గర్వంగా ఉందని వివాలు చేసుకున్న దంపతులను అందరినీ ఆశీర్వదించి . సుఖ సంతోషాలతో పిల్లాపాపలతో. నిన్ను నూరేళ్లు సంతోషంగా ఉండాలి అని వారిని ఆశీర్వదించారు...ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ దత్తాత్రేయ. హైకోర్టు న్యాయమూర్తి మాధవి లత. బిజెపి పార్టీ నాయకులు భరత్. పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల పై కేసు నమోదు చేసిన పోలీసులు

**క్రైమ్ కౌంటర్ న్యూస్ అక్టోబర్ 26:** తిరుమలగిరి మండలంలో ఆటో డ్రైవర్లు అధిక ప్యాసింజర్లను ఎక్కించుకొని ప్రమాద భరితంగా వాహనాలను నడుపుతున్నందుకు అట్టి ఆటోలను పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేయడం జరిగింది మరియు ఆటోలను సీజ్ చేయడం జరిగినది ఇట్టి ఆటోలు అధిక ప్రయాణికులను ఎక్కించుకొని డ్రైవర్లకు ఇరువైపులా మరియు వెనుక వైపున అధిక సంఖ్యలో ఎక్కించుకొని ప్రమాదకరంగా నడుపుతున్నారు గతంలో ఇలాంటి ప్రమాదం జరిగిన సంఘటనలు ఉన్నవి కావున మండలంలోని ఆటో డ్రైవర్లు అందరికీ విన్నవించినది ఏమనగా ఎవరైనా ఈ విధంగా ప్రమాదకరంగా అధిక ప్యాసింజర్ ఎక్కించుకొని ఆటోలు నడిపినచో వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు తెలిపారు

# శేరిలింగంపల్లిలో శ్రీ చైతన్య స్కూల్ ముందు విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన...

**క్రైమ్ కౌంటర్ న్యూస్ అక్టోబర్ 26:** శేరిలింగంపల్లిలోని శ్రీ చైతన్య స్కూల్‌ను జీహెచ్ఎంసీ అధికారులు అకస్మాత్తుగా సీజ్ చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో తీవ్ర ఆగ్రహం చెలరేగింది. వారం రోజులుగా పాఠశాల మూసివేయడంతో వెయ్యి మందికి పైగా విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారు. పరీక్షలు సమీపిస్తున్న సమయంలో స్కూల్‌ను మూసివేయడం పిల్లల భవిష్యత్తుతో ఆటలు ఆడటమే అని తల్లిదండ్రులు మండిపడుతున్నారు. వారి వాదన ప్రకారం ఈ భవనం తొమ్మిది సంవత్సరాలుగా అదే ప్రాంగణంలో పాఠశాలగా నడుస్తోంది. ఇంతకాలం ఎటువంటి అభ్యంతరాలు లేకుండా కొనసాగుతుండగా ఒక్కసారిగా సీజ్ చేయడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో అర్థం కావడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. “భవనంలో లోపాలున్నాయని చెప్పి సీజ్ చేస్తే, శేరిలింగంపల్లిలోని 90 శాతం ప్రైవేట్ స్కూల్స్ కూడా మూసివేయాల్సిందే కదా? మరి ఎందుకు ఒక్క శ్రీ చైతన్య స్కూల్‌నే టార్గెట్ చేస్తున్నారు?” అని తల్లిదండ్రులు నిలదీస్తున్నారు. “సర్కిల్ ఉప కమిషనర్ ప్రశాంతి చెప్పాలి. ఈ నిర్ణయం మీదె అయితే ఆధారం ఏమిటి? లేకపోతే పూర్తి సమాచారం లేకుండానే సంతకం చేశారా? పిల్లల చదువులు ఆగిపోతే బాధ్యత ఎవరిది?” అని వారు ప్రశ్నించారు. అకాడమిక్ ఇయర్ మధ్యలో స్కూల్‌ను సీజ్ చేయడం పరిపాలనా నిర్లక్ష్యం కాదు, నేరమని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. “భవనంలో లోపాలు ఉన్నా వేసవి సెలవుల్లో సరిచేయమని సూచించవచ్చు. కానీ ఇప్పుడు ఈ సమయానికి సీజ్ చేయడం వల్ల పిల్లల భవిష్యత్తు రోడ్డుపాలవుతోంది” అని పేర్కొన్నారు. “ఇలా విద్యార్థులపై ప్రభావం చూపే నిర్ణయాలు తీసుకునే అధికారులను క్షమించం. సర్కిల్ ఉప కమిషనర్ ప్రశాంతి గారు వెంటనే జోక్యం చేసుకుని సీజ్ ఆర్డర్‌ను రద్దు చేయాలి. లేకపోతే తల్లిదండ్రులం అందరం ఏకమై పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతాం” అని హెచ్చరించారు. సీజ్ ఆదేశాలను వెంటనే ఉపసంహరించి, తరగతులు తక్షణమే పునఃప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి నిర్ణయాలు తీసుకునే ముందు విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించి, తల్లిదండ్రులతో చర్చించి సమయానుకూల పరిష్కారం చూపాలని కోరారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో బూత్ నాయకులతో సమావేశం కార్పొరేటర్ ఆవుల లోరవీందర్ రెడ్డి

**క్రైమ్ కౌంటర్ న్యూస్ అక్టోబర్ 26:** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఉపఎన్నికల ప్రచార కార్యక్రమాల లో భాగంగా, బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆదివారం ఎర్రగడ్డ డివిజన్‌లోని 7 బూత్‌ల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన బూత్ స్థాయి నాయకులకు ఎన్నికల వ్యూహాలు, ప్రచార విధానం, ఓటర్లతో మమేకం కావాల్సిన మార్గదర్శకాలు వంటి అంశాలపై దిశానిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖాజా సిద్దిపేట జడ్పిటిసి ఎల్లారెడ్డి నాయకులు ఎం.కె నరేష్ మరియు స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు హాజరవ్వడం జరిగింది.

# మండల్ కమిషన్ అమల్ కరో వర్ణ కూర్చి ఖాళీ కరో మాన్యవార్ కాన్షిరాం

## బీసీలకు 42% రిజర్వేషన్ కై ఇందిరా పార్కులో బీ.ఎస్.పి భారీ ధర్నా పోస్టర్ ఆవిష్కరించిన వరంగల్ జిల్లా నాయకులు

**క్రైమ్ కౌంటర్ న్యూస్ అక్టోబర్ 26:** బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహేన్జీ కుమారి మాయావతి నాయకత్వాన్ని బలపరుస్తూ బిసి,42% రిజర్వేషన్లపై, 1 నవంబర్ నాడు ఉదయం 10 గంటలకు విశాల ధర్నా ప్రదర్శన పిలుపునివ్వడం జరిగింది . ఆదివారం వరంగల్ జిల్లా అధ్యక్షులు బస్కే నాగరాజు జిల్లా ఇన్చార్జులు జన్ను అనిల్ కుమార్ వాస్కుల ప్రవీణ్ వర్ధన్నపేట అధ్యక్షులు పూలపాక శ్రీధర్ బీఎస్పీ పార్టీ బీసీలకు 42% రిజర్వేషన్ పై మహాధర్నా పోస్టర్ ఆవిష్కరించారు జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ

బి.సి ల సమస్యలు తీరుట కొరకై పుట్టిన ఏకైక పార్టీ బీఎస్పీ. పార్టీ కాబట్టి ,రాష్ట్ర నాయకులు, సీనియర్ నాయకులు, మాజీ రాష్ట్ర నాయకులు ,జిల్లా ఇంచార్జిలు,జిల్లా అధ్యక్షులు జిల్లా కమిటీ ప్రతి అసెంబ్లీ నుండి 100 మందిని హాజరు పరచాలని రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ ఆదేశాలు జారీ చేయడం జరిగింది ఈ దేశంలో బీసీల కోసం పోరాడే పార్టీ ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ ఒక్కటే కాంగ్రెస్ బిజెపి పార్టీలు బీసీ ప్రజలను మభ్యపెడుతూ మోసం చేస్తూ ఇక మీ ఆటలు సాగవు బీసీ ప్రజలు ఇకనైనా మేల్కొని బహుజన్ సమాజ్ పార్టీతోనే బీసీలకు సామాజికపరంగా ఆర్థికంగా రాజకీయంగా పరంగా సమాన హక్కులు కలుగుతాయి ఈరోజు బీసీలు 27% రిజర్వేషన్లు పొందుతున్నారంటే ముఖ్య కారకులు మాన్యవర్ కాన్సిరాం బీసీలు ఇకనైనా

మేల్కొని అగ్రవర్ణాల పార్టీలతో మీరు వెళ్లకుండా బహుజన్ సమాజ్ పార్టీ తోనే బీసీలు రాజ్యాధికార దిశగా అడుగులు వేయాలని కోరుతున్నాం

# శ్రీనగర్ కాలనీ అధ్యక్షులు గా పి. సందీప్ ఎన్నిక

**క్రైమ్ కౌంటర్ న్యూస్ అక్టోబర్ 26:** రామంతపూర్ శ్రీనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా పి సందీప్ కుమార్ అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. ఆదివారం శ్రీనగర్ కాలనీ కమిటీ హాల్ లో ఎన్నికల అధికారిగా ఎంఏ జలీల్ పాషా ఆధ్వర్యంలో బ్యాలెట్ పద్ధతిన జరిగిన ఎన్నికల్లో 173 ఓట్లు సాధించి విజయం సాధించారు. అధ్యక్షునిగా పోటీ చేసిన డి సంతోష్ కు 161 ఓట్లు ఎం ప్రవీణ్ కుమార్ కు 52 ఓట్లు పోలయ్యాయి. 173 ఓట్లు వచ్చిన సందీప్ ను అధ్యక్షునిగా ఎన్నికల అధికారి జలీల్ పాషా ప్రకటించారు. కమిటీ సభ్యులుగా జంగారెడ్డి,యాదగిరెడ్డి, రామబ్రహ్మం, చెంచుల్, వెంకటేశ్వర్లు రాములు రాములు, రాజమల్లు లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి ఎంఏ జలీల్ పాషా మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు కాలనీ సంక్షేమం కోసం పాటుపడాలని సూచించారు. ఎన్నికైన నూతన కమిటీ సభ్యులను శ్రీనగర్ కాలనీ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సందీప్ మాట్లాడుతూ కాలనీ సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తానని కాలనీవాసులందరినీ కలుపుకొని ముందుకు వెళ్తానని వెల్లడించారు.

# ఎల్లారెడ్డి గూడలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జోరుగా ప్రచారం

**క్రైమ్ కౌంటర్ న్యూస్ అక్టోబర్ 26:** ఎల్లారెడ్డి గూడ 277 బూత్ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఇంటింటా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపును కాంక్షిస్తూ కెసిఆర్ ప్రభుత్వ ఆయాంలో చేసిన సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తున్నారు. ఈ సందర్భంగా

ఎమ్మెల్యే మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ విజయం తధ్యమని పేర్కొన్నారు. తాము ఎల్లారెడ్డిగూడెం నిర్వహిస్తున్న ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లి వారి పెళ్లికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**క్రైమ్ కౌంటర్ న్యూస్ అక్టోబర్ 26:** చిలుక నగర్ డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొంపల్లి రాజకుమార్ ఏకైక కూతురు భవ్య సందీప్ ముదిరాజుల వివాహం ఆదివారం బొమ్మకు శాంతమ్మ గార్డెన్ లో ఘనంగా జరిగింది. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కొంపల్లి



రాజ్ కుమార్ సోదరులు కొంపల్లి బాలరాజ్, కొంపల్లి రవీందర్ ముదిరాజ్ లతోపాటు బిఆర్ఎస్ నాయకులు జల్లి మోహన్, గుడి మధుసూదన్ రెడ్డి, ఈ రెల్లి రవీందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు వడ్డేపల్లి కిషోర్, నరసింహారెడ్డి, శివాజీ తదితరులు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ఏఐటీయూసీ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

**క్రైమ్ కౌంటర్ న్యూస్ అక్టోబర్ 26:** దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలోని ఏఐటీయూసీ అనుబంద అమాలి కార్మిక సంఘం ఎన్నిక సందర్భంగా ముఖ్యఅతిథిగా, సిపిఐ మండల కార్యదర్శి జిడి ఎల్లయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షతన నిర్వహించిన బాష్పాక పరుశరాములు ఆధ్వర్యంలో ఏఐటీయూసీ నూతన గ్రామ కమిటీ ఎంపిక చేశారు. అధ్యక్షుడి గా మైనాల అశోక్,ఉపాధ్యక్షుడిగా చింత మహేష్ ,ప్రధాన కార్యదర్శి భాష్పాక నవీన్,సహాయ కార్యదర్శి ఎలుక పెళ్లి అయిలయ్య, కోశాధికారి మైనాల సుధాకర్, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాష ఉప్పలయ్య, మాసంపల్లి వాన కొండయ్య, పైండ్ల సుధాకర్,

జీడి నరసింహ , మేడమైసబిక్షపతి, సులుగూరి మహేష్, బాష్పాక కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# దివంగత బిఆర్ఎస్ నేత తిరుమల్ రావు ప్రథమ వర్ధంతి లో పాల్గొన్న సాయి జెన్ శేఖర్

## - తిరుమల్ రావు చేసిన సేవలను చిరస్మరణీయం

**క్రైమ్ కౌంటర్ న్యూస్ అక్టోబర్ 26:** బి ఆర్ ఎస్ పార్టీ దివంగత యువ నేత తిరుమల్ రావు ప్రథమ వర్ధంతి కార్యక్రమం ఆదివారం వి ఎస్ టి కాలనీలోని వారి నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ పాల్గొని తిరుమల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సాయి జెన్ శేఖర్ మాట్లాడుతూ తిరుమల్ పార్టీకి ఎంతగానో సేవ చేశారని ఇప్పుడు తిరుమల్ లేని లోటు వారి కుటుంబానికే కాకుండా పార్టీకి కూడా తీరని లోటని తెలియజేశారు. తిరుమల్ రావు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల్ అన్న వాసు, కట్ట బుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# సినిమా

## పచ్చళ్ల పాపకు ఊహించని షాక్..

బి?గ్?బాస్ హౌస్ లో ఎప్పుడేం జరుగుతుందో ఊహించడం కష్టమే. ఒక్కో కంటెస్టెంట్ స్ట్రాటజీ, గేమ్ , మాట తీరు ఒక్కో విధంగా ఉంటుంది. హౌస్ లోకి వెళ్లకముందు పాజిటివ్ ఫాలోయింగ్ ఉన్నవారు చివరకు నెగిటివిటీతో బయటకు వచ్చిన సందర్భాలు బోలేడు. కొన్నిసార్లు ఊహించని కంటెస్టెంట్స్ ఎలిమినేట్ అవుతుంటారు. మరికొన్ని సార్లు ఓటింగ్ తక్కువ వచ్చిన కంటెస్టెంట్స్ సైతం హౌస్ లో చివరి వరకు నెట్టుకోస్తాడు బి?గ్?బాస్. ఇక ఇప్పటివరకు సీజన్ 9లో ఊహించిన ఎలిమినేషన్స్ జరిగినప్పటికీ.. శ్రీజ దమ్ముని అనుహ్యంగా బయటకు పంపించారు. దీంతో ఆమెది అన్ ఫెయిర్ ఎలిమినేషన్ అని.. ఎలాగైనా శ్రీజ రీఎంట్రీ ఉండాలంటూ డిమాండ్ చేస్తున్నారు నెటిజన్స్. ఇక ఇప్పుడు మరో ఎలిమినేషన్ సమయం దగ్గర పడింది. ఇప్పటికే ఆదివారం ఎపిసోడ్ షూటింగ్ కంప్లీట్ అయిటన్లుగా తెలుస్తోంది.ఇక ముందు నుంచి ఊహించనట్లే హౌస్ నుంచి పచ్చళ్ల పాప అలియాస్ రమ్య మోక్ష ఎలిమినేట్ అయినట్లు టాక్. వైల్డ్ కార్డ్ ఎంట్రీగా వచ్చిన రమ్య మోక్ష.. ఫుల్ నెగిటివిటీతో హౌస్ లోకి అడుగుపెట్టింది. ఇక రావడంతోనే తనూజను అటాక్ చేసింది. ఆమె పర్సనల్ విషయాల గురించి మాట్లాడుతూ.. బ్యాక్ బిచింగ్ చేస్తూ నెగిటివిటీని మూట గట్టుకుంది. అబ్బాయిలతో ఫిజికల్ టాస్కులలో గట్టిగానే పోటీపడుతున్నప్పటికీ ఆమె నోటి దురుసు కారణంగా విపరీతమైన నెగిటివిటీ వచ్చింది. తనూజ, కళ్యాణ్ రిలేషన్ గురించి అనవసర వ్యాఖ్యలు చేయడం.. ఇతర కంటెస్టెంట్స్ దగ్గర అటిట్యూడ్ చేయడం ఆమెకు మైనస్ అయ్యాయి. ఈ వారం నామినేషన్లలో రీతూ, సాయి శ్రీనివాస్, దివ్య, తనూజ, సంజన, కళ్యాణ్ ఉండగా.. వీరిలో సాయి శ్రీనివాస్, రమ్యకు తప్పితే మిగతా అందరికి మంచి ఓటింగ్ వచ్చింది. అయితే రమ్య నోటి దురుసుతో చిరాకు పడిన అడియన్స్ ఆమెను ఎలాగైనా బయటకు పంపించాలని సాయి శ్రీనివాస్ కు ఓటింగ్ గుద్దిపడేశారు. రమ్య డేంజర్ జోన్ లోకి వచ్చేసింది.ఇక ఇప్పుడు రమ్య మోక్ష ఎలిమినేట్ అయ్యింది. ఈవారం డబుల్ ఎలిమినేషన్ అయిన సంగతి తెలిసిందే. టైఫాయిడ్, డెంగ్యూ, జ్వరంతో బాధపడుతున్న ఆయేషా.. స్వయంగా హౌస్ నుంచి బయటడకు వచ్చిన సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు రమ్య మోక్ష ఎలిమినేట్ అయ్యింది. అయితే ఇప్పుడు వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఈవారం ఎలిమినేట్ అయిన కంటెస్టెంట్స్ తిరిగి రీఎంట్రీ ఇవ్వనున్నారని.. అందులో ఇద్దరు కంటెస్టెంట్స్ తిరిగి హౌస్ లో ఉండనున్నారని తెలుస్తోంది.

## చలికాలంలో నెల రోజుల పాటు తేనె తాగితే ఏం జరుగుతుందో తెలుసా?

తేనె సహజమైన తీపి పదార్థం. ఇది ఎంజైములు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా కలిగి ఉంటుంది. రోగనిరోధక శక్తిని పెంచి, గొంతు నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. పోషకాహార నిపుణురాలు లవ్‌నీత్ బాత్రా శీతాకాలంలో తేనె తినడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ ప్రయోజనాలు శీతాకాలపు ఆరోగ్యానికి ఎలా దోహదపడతాయో తెలుసుకుందాం. తేనెను మితంగా తీసుకున్నప్పుడు అది మన ఆరోగ్యానికి పలు రకాలుగా తోడ్పడుతుంది.రోగనిరోధక శక్తి పెంపు: తేనెలో యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. శీతాకాలపు జలుబు, ఫ్లూ వంటి వాటిని నివారించడంలో కీలకం.

దగ్గు, గొంతు నొప్పి ఉపశమనం: తేనెలో దగ్గును అణిచివేసే లక్షణాలు ఉన్నాయి. ఇది గొంతు నొప్పిని తగ్గించడానికి సహజ నివారణగా పనిచేస్తుంది. రాత్రి పడుకునే ముందు కొద్దిగా తీసుకుంటే దగ్గు తగ్గుతుంది.

యాంటీఆక్సిడెంట్లు పుష్కలం: తేనె యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉంటుంది. ఇవి ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి, శరీర కణాలను రక్షించడానికి సహాయపడతాయి. ఇది దీర్ఘకాలిక ఆరోగ్యానికి దోహదపడుతుంది.

జీర్ణక్రియ మెరుగుదల: తేనె ఎంజైమ్‌లను కలిగి ఉంటుంది. ఇవి ఆహారం జీర్ణం కావడాన్ని మెరుగుపరుస్తాయి. జీర్ణ సమస్యలను తగ్గిస్తాయి.

శక్తి వనరు: తేనెలో సహజ చక్కెరలు ఉన్నాయి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. చలికాలంలో చురుకుగా ఉండడానికి ఇది ఉపయోగపడుతుంది.

శుద్ధి చేసిన చక్కెర ప్రత్యామ్నాయం: మితంగా తీసుకున్నప్పుడు, తేనె శుద్ధి చేసిన చక్కెర కంటే ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయంగా ఉంటుంది. టీ లేక స్వీట్లలో దీనిని వాడవచ్చు. తేనె ఒక రకమైన చక్కెర మాత్రమే. డయాబెటిస్ లేక నిర్దిష్ట ఆహార పరిమితులు పాటించే వారు దీనిని మితంగానే తీసుకోవాలి.

శీతాకాలంలో మీరు ఒక నెల రోజుల పాటు మితంగా తేనెను తీసుకుంటే, అది మీ ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. తేనెలోని యాంటీమైక్రోబయల్ యాంటీఆక్సిడెంట్ లక్షణాల కారణంగా, మీ రోగనిరోధక శక్తి పెరుగుతుంది, దీనివల్ల జలుబు, దగ్గు వంటి సాధారణ శీతాకాలపు అనారోగ్యాల నుండి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా, తేనె గొంతు నొప్పిని ఉపశమనం చేసి, దగ్గును తగ్గిస్తుంది. అంతేకాక, ఇది శుద్ధి చేసిన చక్కెర కంటే ఆరోగ్యకరమైన శక్తి వనరుగా పనిచేసి, జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. అయితే, తేనెను కేవలం మితంగానే తీసుకోవడం, డయాబెటిస్ వంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వైద్యుల సలహా తీసుకోవడం ముఖ్యం.

## చింత గింజలతో ఎంత ఆరోగ్యమో తెలిస్తే ఒక్క గింజ పడేయరు..!

చింతపండు గింజలు అనేక పోషకాలు, ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. వాటిలో ప్రోటీన్, ఫైబర్, అమైనో ఆమ్లాలు, మెగ్నీషియం, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు అధికంగా ఉన్న చింతపండు గింజలను వేయించి, పొడిగా లేదా స్మూతీలు, సూప్‌లు, సాస్‌లలో కలపవచ్చని ఆమె వివరించారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, చింతపండు గింజలు ఆర్థరైటిస్‌కు ప్రత్యక్ష చికిత్సగా పనిచేయవు. కానీ, వాటి లక్షణాలు శరీరంలో మంట, నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి.

ఎవరు తినకూడదు? : చింతపండు గింజలను ఎక్కువగా తీసుకోవడం వల్ల అజీర్ణం లేదా గ్యాస్ సమస్యలు వస్తాయి. డయాబెటిస్ మందులు తీసుకునే వ్యక్తులు ఈ విత్తన పొడిని తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి. గర్భిణీ స్త్రీలు లేదా పిల్లలు దీనిని తీసుకునే ముందు ఆరోగ్య సంరక్షణ నిపుణులను సంప్రదించాలి.

ఎలా ఉపయోగించాలి: చింతపండు గింజలను ఎండబెట్టి వేయించి పొడిగా చేసుకోవాలి. మీరు ఈ పొడిని ప్రతిరోజూ 1/2 టీస్పూన్ వేడి నీటిలో కలిపి తాగవచ్చు. లేదా తేనెతో కలిపి తినవచ్చు. మీరు ఈ పొడిని తులసి లేదా నీటితో కలిపి ఫేస్ మాస్క్‌గా కూడా అప్లై చేసుకోవచ్చు.

## 7 నెలల తర్వాత రీఎంట్రీ.. కట్‌చేస్తే.. ఆస్ట్రేలియాలో అత్యధిక పరుగులు..

దాదాపు ఏడు నెలల తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి వచ్చిన రోహిత్ శర్మ, ఆస్ట్రేలియా పర్యటనలో అద్భుత ప్రదర్శన చేశాడు. భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో అతను అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. అతను ఒక సెంచరీతో సహా మొత్తం 202 పరుగులు చేశాడు. సిడ్నీ %ూణ×%లో అతను ప్లేయర్ ఆఫ్ ది సిరీస్, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. మూడవ %ూణ×%లో, రోహిత్ 125 బంతుల్లో అజేయంగా 121 పరుగులు చేశాడు. రెండు క్యాచ్‌లు కూడా తీసుకున్నాడు.

రోహిత్ బరువు తగ్గడం వల్ల ప్రయోజనం పొందాడా..?

భారత మాజీ క్రికెటర్ ఆర్. అశ్విన్ రోహిత్ శర్మను ప్రశంసలతో ముంచెత్తాడు. రోహిత్ గురించి అత్యంత అద్భుతమైన విషయం ఏమిటంటే అతను పూర్తిగా ఫిట్‌గా కనిపించాడని అతను చెప్పాడు. అందుకే అతను పరుగులు చేసి ముందుకు సాగగలిగాడు. గిల్‌తో కలిసి పరిగెత్తేటప్పుడు అతను మూడవ పరుగు కూడా కోరుకున్నాడు. కానీ, గిల్ నిరాకరించాడు. బ్యాటింగ్ నాణ్యత ఎల్లప్పుడూ బాగుంటుంది. కానీ, ఫిట్‌గా ఉన్నప్పుడు, తేలికగా భావిస్తారు. మీ నైపుణ్యాలు మెరుగుపడతాయి. రోహిత్ అద్భుతంగా కనిపించాడు. అతను పూర్తిగా సిద్ధంగా, సమతుల్యంగా కనిపించాడు.

రోహిత్, కోహ్లీలపై నమ్మకం ఉంచండి..

“గత దశాబ్దంలో రోహిత్ అత్యుత్తమ వైట్-బాల్ బ్యాట్స్‌మెన్‌లలో ఒకడు. విరాట్, రోహిత్ ఇద్దరూ పరుగులు చేస్తారని నాకు ఎప్పుడూ పూర్తి నమ్మకం ఉంది” అని అశ్విన్ అన్నారు. రోహిత్ ప్రదర్శనతో, భారత జట్టు సిడ్నీ వన్డేను తొమ్మిది వికెట్ల తేడాతో గెలుచుకుంది. సిరీస్‌లో క్లీన్ స్వీప్ నుంచి కాపాడుకుందని తెలిపాడు.సిడ్నీ వన్డేలో రోహిత్ శర్మ ఎన్ని పరుగులు చేశాడు?

ఆస్ట్రేలియాతో జరిగిన సిడ్నీ వన్డేలో రోహిత్ శర్మ 125 బంతుల్లో 121 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు.

ఆస్ట్రేలియాతో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో రోహిత్ శర్మ ఎన్ని పరుగులు చేశాడు?

మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో అత్యధిక పరుగులు (202) చేసిన రోహిత్ శర్మ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా ఎంపికయ్యాడు.

## అది చూసి సెలెక్ట్ చేస్తారా? బీసీసీఐ ఒక రేంజ్‌లో విరుచుకుపడ్డ అజింక్యా రహానె!

ముంబై జట్టు 2025-26 రంజీ ట్రోఫీలో ఛత్తీస్‌గఢ్‌తో రెండో రౌండ్ మ్యాచ్ ఆడుతోంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై జట్టు రెండో రోజు ఆట ముగిసే సమయానికి 8 వికెట్ల నష్టానికి 406 పరుగులు చేసింది. జట్టు తరపున సీనియర్ బ్యాట్స్‌మన్ అజింక్య రహానె తన 42వ ఫస్ట్-క్లాస్ సెంచరీని సాధించాడు. అజింక్య రహానే ఇన్నింగ్స్ ముంబైని ఇబ్బందుల నుండి కాపాడింది. అతను బ్యాటింగ్‌కు దిగే సమయానికి ముంబై 3 వికెట్లకు 38 పరుగులు చేసి కష్టాల్లో పడింది. ఆ తర్వాత రహానే జట్టు ఇన్నింగ్స్ ను నడిపించాడు, 303 బంతుల్లో 21 ఫోర్లతో సహా 159 పరుగులు చేశాడు. ఈ చిరస్మరణీయ ఇన్నింగ్స్ తర్వాత మీడియాతో మాట్లాడిన రహానే, టీమ్ ఇండియాకు తిరిగి రావడం గురించి ఒక ముఖ్యమైన ప్రకటన చేశాడు. ‘ఎంపికకు వయస్సు అడ్డంకి కాకూడదు. ఇది వయస్సు గురించి కాదు, ఉద్దేశ్యం గురించి. ఇది ఎర్ర బంతితో అభిరుచి, కృషి గురించి. ఏజ్ ఎక్కువ ఉందని నిర్లక్ష్యం చేయడంతో నేను ఏకీభవించను. ఎందుకంటే మైఖేల్ హస్సీ 30 ఏళ్ల వయసులో ఆస్ట్రేలియాలో అరంగేట్రం చేసి చాలా పరుగులు చేశాడు. రెడ్-బాల్ క్రికెట్‌లో అనుభవం ముఖ్యం. ఆస్ట్రేలియాలో భారత జట్టుకు నా అవసరం ఉందని నేను భావిస్తున్నాను. 34-35 తర్వాత ఆటగాళ్లు వృద్ధులని ప్రజలు భావిస్తారు. కానీ రెడ్-బాల్ క్రికెట్‌పై ఆసక్తి ఉన్న ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలి. “సెలెక్టర్లు గణాంకాలపైనే కాకుండా ఉద్దేశ్యం, అభిరుచిపై దృష్టి పెట్టాలి. ఇది ఎల్లప్పుడూ ప్రదర్శన గురించి కాదు, కానీ ఒక ఆటగాడు ఎర్ర బంతితో ఆడటానికి ఎంత అంకితభావంతో ఉన్నాడనేది ముఖ్యం” అని రహానె అన్నాడు.

అజింక్య రహానే చివరిసారిగా టీం ఇండియా తరపున ఆడినప్పటి నుండి రెండు సంవత్సరాలకు పైగా అయ్యింది. అతను చివరిసారిగా జూలై 2023లో భారతదేశం తరపున టెస్ట్ మ్యాచ్ ఆడాడు. అప్పటి నుండి సెలెక్టర్లు అతనికి అవకాశం ఇవ్వలేదు. అతని గత రెండు దేశీయ సీజన్లు కూడా అంతగా ఆకట్టుకోలేకపోయాయి. ఇవన్నీ ఉన్నప్పటికీ, పోరాటాన్ని వదులుకోని రహానే, ఇప్పటికీ తిరిగి రావాలని ఆసక్తిగా ఉన్నాడు.

Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.Published by Banka Indira. at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com